సింగరేణి ఓ ఉద్యోగాల గని




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

వరంగల్‌లో బ్యాంకు ఆఫ్ ఇండియా (బిఓఐ) ప్రాసెసింగ్ కార్యాలయం ప్రారంభం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 267 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 23 సెప్టెంబర్ 2025


# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

● వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం ● చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు- సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల మిగతా2లో...

## దేశవ్యాప్తంగా జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్

- దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ లేఖ..!




# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు

బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని మిగతా2లో...



## నేడు మేడారం సందర్శనకు సిఎం రాక


- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు, 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించు కున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న మిగతా2లో...

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి

శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి




**అమరావతి,22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రబు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద మిగతా2లో...




## విజయవాడ ఉత్సవ్‌కు తొలగిన అడ్డంకి

దేవాలయ భూముల వినియోగంపై పిటిషన్ డిస్మిస్

## హైదరాబాద్‌లో కుండపోత వాన..




## జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు



**భువనగిరి,22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో మిగతా2లో...



## ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

- తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూ సలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు మిగతా2లో...

## సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం

ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ.1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ.819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ.5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ

మిగతా2లో...

## ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం



# జీఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు- సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# దేశవ్యాప్తంగా జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ సంస్కరణలు ప్రస్తుతం వాటి ప్రభావాన్ని చూపిస్తున్నాయని.. దేశవ్యాప్తంగా 'జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్' ప్రారంభమైందని ప్రధానమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రజల పొదుపును పెంచుతాయని.. సమాజంలోని ప్రతి విభాగానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు వృద్ధి, పెట్టుబడులను పెంచుతాయని.. ప్రతి రాష్ట్రం, పురోగతిని వేగవంతం చేస్తాయన్నారు.జీఎస్టీ సంస్కరణలు వ్యవస్థను సరళీకృతం చేశాయని, పన్ను రేట్లను తగ్గించాయని.. పొదుపుకు దారితీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వావలంబన భారతదేశం లక్ష్యం వైపు పురోగతిని నొక్కి చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదారులు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించాలని.. 'మీరు ఏది కొన్నా స్వదేశీ.. మీరు ఏది అమ్మినా స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమ, తయారీని ప్రోత్సహించాలని.. పెట్టుబడి వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు- నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# విజయవాడ ఉత్సవ్‌కు తొలగిన అడ్డంకి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** విజయవాడ ఉత్సవ్‌కు ఆటంకం తొలగింది. ఉత్సవ్ నిర్వహణకు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు- వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషనర్‌కు నేరుగా ఏదైనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది. భక్తుల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను నిలిపేందుకు రాజకీయ కారణాలతోనే పిటిషన్ వేశారని చెప్పారు. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని.. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఏమైనా ఉంటే హైకోర్టు చూసుకుంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై జోక్యానికి విషయమేమీ కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

**రాయపూర్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

# సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు- కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

(మొదటి పేజీ తరువాయి)



నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు- చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు-, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు- వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు-న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు- ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు- ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు- ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

# హైదరాబాద్‌లో కుండపోత వాన..

● వాహనదారులకు ఇబ్బందులు..!

**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతున్నది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. బీఎన్‌రెడ్డినగర్, నానక్‌రామ్‌గూడతో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. రోడ్లపై భారీగా భారీగా నిలువడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.అయితే, ఖైరతాబాద్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, ఓయూ, ఎల్‌బీనగర్‌తో పాటు సహా ఉత్తర, పశ్చిమ, సెంట్రల్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌తో పాటు జనగాం, కరీంనగర్, కామారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో రాబోయే రెండుగంటల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# సింగరేణి ఓ ఉద్యోగాల గని

● మీడియా సమావేశంలో భట్టి



**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు- ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి స్పందిస్తూ అది రాష్ట్ర ప్రభుత్వనికి ఉన్న నిబద్ధత అని పేర్కొన్నారు.

# మనవాళలకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

● కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది: పొన్నం

**సిద్దిపేట,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు-ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వారి తెలివి తేటలను మన దేశంలో పెట్టాలని కోరుతున్నాను.. ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ వేసి కంపెనీలకు స్వాగతం పలుకుతున్నాయి. ఇక, విదేశాల్లో ఉన్న తెలంగాణ వారంతా తెలంగాణలో పెట్టు-బడులు పెట్టాలి అని కోరారు. గ్రామీణ ప్రాంతాలను పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# ఆక్రమనల తొలగింపులో వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**

**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ-ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజుల రామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్‌ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

# వరంగల్‌లో బ్యాంకు ఆఫ్ ఇండియా (బీఓఐ) ప్రాసెసింగ్ కార్యాలయం ప్రారంభం





**వరంగల్ : సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):**బ్యాంకు ఆఫ్ ఇండియా (బీఓఐ) ప్రాంతీయ రుణాల ప్రాసెసింగ్ కార్యాలయాన్ని వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి ప్రాంతంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. బీఓఐ తెలంగాణ జోనల్ మేనేజర్ ముఖేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి బ్యాంకు ప్రాసెసింగ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాసెసింగ్ కార్యాలయం ద్వారా వ్యాపార, వ్యవసాయ, గృహ నిర్మాణ, వాహనాలు, విద్య తదితర రుణాలు త్వరితగతిన అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తమ ఖాతాదారులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించేందుకు ఈ బ్రాంచిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా తెలంగాణ జిల్లాలకు ఈ కార్యాలయం తన సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఓఐఓఏ జనరల్ సెక్రటరీ గాలేటి నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంక్ ఆఫ్ ఇండియా కి 120 సంవత్సరాల ఘన చరిత్ర ఉందని, ఖాతాదారుల సహకారంతో బ్యాంకు మరింత వృద్ధి చెందుతూ దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ లు కే. మధుకర్ గౌడ్, కే. దీపక్, ఎస్ఎస్ చౌహాన్, మేనేజర్ లు గోపిక్రిష్ణ, జీవన్, రాజేష్, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బంది, కస్టమర్ లు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి..







- జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి..
- సమస్యలు వెంటనే పరిష్కరించాలి..
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య..

**వరంగల్ : సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయక త్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందనితెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడబ్ల్యూజే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాద్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాద్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.**నూతనకమిటీ ఎన్నిక..** టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యులను ఎన్నుకున్నారు.

## సబియా సుల్తానాకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**షాద్ నగర్,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** దివంగత న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే షాద్నగర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులకు ఒక ప్రత్యేకమైన అభిమానం, గౌరవం ఉండేది. ఆయన మహిళా న్యాయవాదుల పట్ల చాలా హుందాగా గౌరవంగా ప్రవర్తించే వారిని మహిళా న్యాయవాదులు అంటూ ఉంటారు. జూనియర్ న్యాయవాదులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు మరియు ప్రోత్సాహం అందించేవారు తాండ్ర వీరేందర్ రెడ్డి. తండ్రికి తగ్గట్టుగానే కుమారుడు శ్రవణ్ రెడ్డి కోడలు విశాల ఫోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన మహిళ న్యాయవాది సబియా సుల్తానాను ప్రత్యేకంగా కలుసుకొని శాలువాతో సన్మానించి సత్కరించి, గుర్తుగా ఒక పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా మాట్లాడుతూ దివంగత సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి అంటే తనకు ఒక ప్రత్యేకమైన అభిమానమని, న్యాయ రంగంలో నిష్ణాతులైన వీరేందర్ రెడ్డి ఎప్పుడూ మంచి మంచి సలహాలు ఇచ్చే వారిని, ఒక పెద్ద మనిషిగా హుందాతనంగా వ్యవహరిస్తూ అందరి పట్ల గౌరవంగా ఉండే వారిని, తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిలు తనను సన్మానించడం పట్ల నిజంగా వీరేందర్ రెడ్డి గారే సన్మానించినట్టు ఉందని సంతోషపడ్డారు. ఈ అద్భుత క్షణాలు జీవితంలో మరువలేనివని తనను సన్మానించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నేడు మేడారంకి రానున్న సీఎం

- మేడారం జాతర అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పర్యటన







**ములుగు సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆసియా ఖండంలోనే అతి పెద్ద మేడారం జాతరను మరింత వైభవంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఆయన స్వయంగా మేడారం చేరుకొని క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించనున్నారు.గతంలో మేడారం జాతరకు తాత్కాలిక ఏర్పాట్లతో మాత్రమే ప్రభుత్వాలు పరిమితమయ్యేవి. కానీ తొలిసారి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యక్షంగా జాతర నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, పూజారులు, ఆదివాసీ పెద్దలు, ప్రజా ప్రతినిధులతో సమావేశమై కొత్త నిర్మాణాలు, అభివృద్ధి పనులపై సమీక్ష జరపనున్నారు.ఆదివాసీ సంప్రదాయాలకు భంగం కలగకుండా, వారి సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం సంకల్పించింది. గద్దెల వద్దకు భక్తులు సులభంగా చేరుకునే మార్గాలు, స్వాగత తోరణాలు, జంపన్న వాగులో స్నానాల సదుపాయాలు వంటి కీలక ఏర్పాట్లకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.పురాతన ఆలయాల పునరుద్ధరణలో ప్రసిద్ధి చెందిన స్తపతి ఈమని శివనాగిరెడ్డి సేవలను వినియోగిస్తూ, విలువైన గ్రానైట్, లైమ్‌స్టోన్ రాళ్లతో నిర్మాణాలు చేయాలని నిర్ణయించారు.రెండేళ్లకోసారి జరిగే మహా జాతరతో పాటు, ఏడాది పొడవునా మేడారం గద్దెలను దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వసతి, మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించింది.మేడారం అభివృద్ధి ద్వారా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేస్తూనే, ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతమివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. దీని ఫలితంగా మేడారం సమీపంలోని రామప్ప ఆలయం సహా ఇతర ప్రదేశాలకు భక్తుల రాక పెరిగి, స్థానికులకు ఉపాధి అవకాశాలు మరింతగా లభించే అవకాశం ఉంది

# సంక్షేమ పథకాల్లో అర్హులైన పేదలకు న్యాయం చేయండి

- నాగయ్య పల్లె లబ్ధిదారుల ఎంపికలు నిరుపేదలకు అన్యాయం జరిగింది!
- గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలి!
- పార్టీలకతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలి!: డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్!
- డిబీఎఫ్, డీఎస్పీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసులో వినతిపత్రం అందజేత!



**హన్మకొండ,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లు, పాడి గేదెల పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొదలగు సంక్షేమ పథకాల లబ్ధి దారుల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్)జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ కోరారు. ఈ మేరకు నాగయ్య పల్లి గ్రామానికి చెందిన అర్హులైన నిరు పేదల దరఖాస్తులను డీఎస్పీ, డీబిఎఫ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసులోని జూనియర్ అసిస్టెంట్ సందీప్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగయ్య పల్లి గ్రామానికి చెందిన సంక్షేమ పథకాల లబ్ధి దారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీ వారికే ప్రాధాన్యత కల్పించి అర్హులైన నిరు పేదలకు అన్యాయం చేశారని ఈ విషయం నిన్న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసిన నిజ నిర్ధారణలో తేలిందని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారానే పారదర్శకం గా జరగాలని, పార్టీల కతీతంగా పేదలకు ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా కన్వీనర్ మైదాన్ రవి మహారాజ్, మండల అధ్యక్షుడు బాలాజీ రజనీకాంత్, జిల్లా నాయకుడు ఎస్కే సలీం, నాగయ్య పల్లె గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, నాయకులు మాదాసి రాజశేఖర్, మాదాసి సరిత, ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- ఇసుక రవాణా గురించి అవగాహనా కల్పిస్తున్న శాయంపేట మండల అధికారులు



**శాయంపేట,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** శాయంపేట మండలంలో జరిగే ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులకు తరలించే ఇసుక రవాణా గురించి శాయంపేట సీఐ రంజిత్ రావ్, శాయంపేట ఎస్సై పరమేశ్వర్, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర అవగాహనా కల్పిస్తూ ఇసుక తరలించే వాహనాలకు లైసెన్స్ కలిగి ఉండాలని మరియు కూపన్లు కలిగి ఉండాలని, ఇసుకను ఎక్కువ రేట్లకు అమ్మకూడదని తెలియజేసారు. ఇట్టి నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోబడును అని ఈ సందర్భంగా వారు హెచ్చరించడం జరిగింది.

# సంఘవికాసంతోనే దేశాభివృద్ధి...

**- విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**

**- ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి**





**కరీంనగర్,సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుధ్యానికి ఏ విధంగా పనిచేస్తాయ,దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ, మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులను విస్మరించిన సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం...

**- కేవలం 5500 లాభాల.**

**- వాటా ఇచ్చి చేతులు. -దులుపుకోవడం కాంట్రాక్ట్ కార్మికులను దగా చేయడమే.**

**- పల్లెత్తు మాట కూడా ప్రస్తావించని గుర్తింపు సంఘం.**

**గోదావరిఖని,సెప్టెంబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రజా భవన్ లో నిర్వహించిన సింగరేణి గని కార్మికులకు లాభాల వాటా విషయము లో 41 వేలమంది పర్మనెంట్ కార్మికులు పనిచేస్తుండగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల విషయంలో ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘము పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వారి సమస్యను అసలు ప్రస్తావనే లేకుండా విస్మరించడం పట్ల, ఎంగిలి మెతుకుల్లాగా కేవలం 5500 వాటాను ప్రకటించడము పట్ల తీవ్ర అభ్యంతరాన్ని నిరసనను తెలియజేస్తున్నాం ఈ చర్య కాంట్రాక్ట్ కార్మికులను నిలువునా దగా చేయడమే అని తెలియజేస్తున్నాం. 6394 కోట్ల వాస్తవిక లాభాల నుండి వాటా ఇవ్వకుండా కేవలం 2360 కోట్ల లాభాల నుండి వాటాను ఇచ్చి 819 కోట్లను కార్మికులకు వాటాగా చెల్లించాలని నిర్ణయం తీసుకోవడం లో ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం మిగతా నాలుగు వేల కోట్ల రూపాయలకు పైగా కార్మికుల సొమ్ము ఏ దారివైపు మళ్ళిందో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 18 నెలలు గడిచినప్పటికీ నేటికీ వేతనాలు పెంచక పోవడం, వీరి శ్రమతోటి వచ్చిన లాభాల నుండి కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తిని తెలియజేస్తున్నారు. ఇటీవల ప్రజా భవన్ ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో సైతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ ఆ దిశగా ఇలాంటి చర్యలు కూడా తీసుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని, వీరికి అతి తక్కువ వేతనాలు ఇచ్చి తద్వారా వచ్చిన లాభాల నుండి వీరికి ఆశించిన స్థాయిలో వాటా లేకపోవడం వీరిని తీవ్ర వివక్షతకు గురి చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వారి కుటుంబాలు పండుగ జరుపుకోవాలని కనీసం అడ్వాన్స్ ఇచ్చే దుస్థితి కూడా సింగరేణిలో లేదు. లాభాల్లో వాటా ఎంగిలి



మెతుకుల్లాగా 5500 రూపాయలు బోనస్ ఇవ్వడం సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనం. కాంట్రాక్ట్ కార్మికులంతా ప్రభుత్వాల, యాజమాన్యాల దయాదా క్షిణ్యాల మీద హక్కులు వస్తాయని భ్రమలు పడకుండా పోరాటమే ఏకైక మార్గంగా, పోరాటాల ద్వారానే హక్కులు వస్తాయని గత చరిత్రను నెమర వేసుకొని భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# వాసవి కిట్టు పార్టీ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**గంగాధర సెప్టెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో ఆర్యవైశ్య మహిళ మల్ల అందరూ కలిసి కిట్టు పార్టీ తరపున ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు. "బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక అలాగే బతుకమ్మ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన పండుగ అని, దీన్ని స్త్రీల పండుగ అని కూడా అంటారు. "బతుకమ్మ అంటే జీవం ఇచ్చే తల్లి అనే అర్థం. ఈ పండుగలో మహిళలు వివిధ రకాల పువ్వులతో (గున్నే మల్లె, గుమ్మడి, బంతి, తంగేడు, చామంతి మొదలైనవి) బతుకమ్మను అలంకరించి తొమ్మిది రోజులపాటు పాటలు పాడుతూ ఆడుతారన్నారు. పూలతో పూజించడం ద్వారా పర్యావరణానికి గౌరవం తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ పండుగలో గ్రామీణ సౌభ్రాతృత్వం, ఐక్యత ప్రతిబింబిస్తుందన్నారు. అలాగే తల్లులు, కూతుళ్లు, చెల్లెళు ళ్ళ కలిసి ఉత్సాహంగా జరుపుకోవడం ద్వారా కుటుంబ బంధాలు బలపడతాయన్నారు. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ చివరి రోజు బతుకమ్మను చెరువులలో, కుంటలలో నిమజ్జనం చేస్తారు. ఇట్టి కార్యక్రమానికి గంగాధర మండల ఆర్యవైశ్య వాసవి కిట్టు పార్టీ మహిళా లుపాల్గొన్నారు

# సివిల్ హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు బీటీ(తారు) రోడ్డు వేయాలని ప్రజావాణిలో అర్జి ఇచ్చిన అన్నేమల్ల సురేష్...




**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 22(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ నుండి బస్టాండ్ వరకు సవరన్ మసీదు స్మశాన వాటిక వరకు ఉన్న రహదారి యొక్క రోడ్డు చాలా అధ్వాన్నమైన పరిస్థితిని మీ దృష్టికి తీసుకురావాలనీ అనుకుంటున్నానని. బీటీ రోడ్డు బాగా దెబ్బతిన్నది, దీని వలన రోగులు, పాఠశాల పిల్లలు, ప్రయాణికులు మరియు సాధారణ ప్రజలకు చాలా అసౌకర్యం కలుగుతోంది. తాత్కాలిక ప్యాచ్ వర్క్ కు బదులుగా, సజావుగా మరియు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి పూర్తి బీటీ(తారు) రోడ్డు వేయాలని ప్రజల తరపున మేము ప్రజావాణిలో అర్జి ఇచ్చి అభ్యర్థిస్తున్నామనీ, కరీంనగర్ టౌన్ సామాజిక కార్యకర్త, సవరన్-స్ట్రీట్ ఎఐఎంఐఎం టౌన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అన్నేమల్ల సురేష్ చెప్పారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో జనరేటర్ ఏర్పాటు నిమిత్తం HDS హాస్పిటల్ డివలప్మెంట్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు సోమవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపండెంట్ డా.విజయ్ శంకర్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ భీమ్ రావు పాటిల్ కలసి వినతి పత్రం సమర్పించారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తక్షణమే స్పందించి జనరేటర్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తక్షమే సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు ఆస్పత్రి సూపర్డెంట్,ఆసుపత్రి సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.





# శ్రీ మహాశక్తి దేవాలయంలో వైభవంగా శ్రీ దేవి నవరాత్రోత్సవాలు




## మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరిగా అమ్మవారు దర్శనం...

**కరీంనగర్,సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** భక్తుల పాలిట కొంగుబంగారంగా విలసిల్లుతున్న శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాడు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో ప్రారంభమయ్యాయి. ఈ తొమ్మిది రోజుల పండుగలో భాగంగా, మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో అశేష భక్తజనానికి దర్శనమిచ్చారు. బాలాత్రిపుర సుందరి అంటే జ్ఞానాన్ని, శక్తిని ప్రసాదించే తల్లిగా పురాణాలు చెబుతున్నాయి. అమ్మవారిని ఈ అలంకారంలో దర్శించుకోవడం వల్ల జ్ఞానవృద్ధి, సకల కార్యసిద్ధి కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. **ప్రత్యేక పూజలు, దీక్ష స్వీకరణ** ఉత్సవాల ప్రారంభానికి ముందు, వేద పండితులు శాస్త్రోక్తంగా స్వస్తిపుణ్యాహవాచనం మరియు మాతృకా పూజ వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం, అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి, తొలిరోజు నవరాత్రి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా, ఆలయంలోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు సుందరమైన ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయన కూడా అమ్మవారి దీక్షను స్వీకరించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి రాకతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెరిగింది. **ఆధ్యాత్మిక వైభవం** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో, పూలతో అలంకృతమై సరికొత్త శోభను సంతరించుకుంది. మొదటి రోజు కావడంతో భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు. ఆలయ కమిటీ వారు భక్తుల సౌకర్యార్థం పాలు, ప్రసాదాల పంపిణీతో పాటు, క్యూలైన్ల నిర్వహణకు







అన్ని ఏర్పాట్లు చేశారు. రోజుకు ఒక అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనుండగా, నవరాత్రులు పూర్తయ్యే వరకు పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు తొమ్మిది రోజుల పాటు అత్యంత ఘనంగా కొనసాగనున్నాయి.

# దసరా సెలవులు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్**

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెలవులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తరగతులు**

**విద్యార్థుల మధ్య తారతమ్యం సృష్టించడం సరైనది కాదు. ఇది వివక్షతకు దారితీస్తోంది**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులను ఉల్లంఘించి పాఠశాలలను నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దసరా సెలవులు ప్రకటించినప్పటికీ, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి పాఠశాలలు, కళాశాలలు నడుపుతున్న యాజమాన్యాలపైన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే లో డిఆర్ఓ పద్మశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసి సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. అయితే, ఖమ్మం జిల్లా కేంద్రంలో అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఉత్తర్వులను లెక్క చేయకుండా విద్యార్థులను బలవంతంగా పాఠశాలలకు రప్పిస్తూ తరగతులు నిర్వహిస్తున్నాయన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై వారు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెలవులు, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు తరగతులు నిర్వహించడంపై ఇటు విద్యార్థులు, అటు తల్లిదండ్రుల మధ్య తారతమ్య భేదాలు సృష్టించబడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదవని వారిగా, ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులు బాగా కష్టపడి చదివేవారిగా బేధాభిప్రాయాలు వెల్లివెత్తుతాయని అన్నారు. ప్రభుత్వ విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థుల మధ్య వెలకట్టలేని తారతమ్యం సృష్టించబడుతోందన్నారు. ఇది రాను రాను విద్యార్థుల మధ్య వివక్షతకు దారితీసే అవకాశం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ తంతు కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల మధ్య తారతమ్యం సృష్టించకుండా ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ విద్యార్థులందరికీ ఒకే విధమైన విధివిధానాలు, అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు సమానంగా అమలయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, జిల్లా సహాయ కార్యదర్శి సాధిక్ పాషా, జిల్లా నాయకులు హరీష్ చంద్ర, శివ, తదితరులు పాల్గొన్నరు.

## వికలాంగులు వృద్ధులు వితంతువుల ఫించన్ కొరకు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం...





**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 22(పిసి డబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ కోసము జిల్లా కలెక్టర్ కి అనవైన కౌసల్య, సుజాత, దేవసాని ప్రియదర్శిని లు దరఖాస్తు ఫారాలను ఇవ్వడం జరిగింది, ఆ తర్వాత పిహెచ్సి ఏడీ సరస్వతి నీ కలవడం జరిగింది, ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా పోలీసులకు ప్రత్యేక గ్యాస్ పంపిణీ సౌకర్యం

### గ్యాస్ పంపిణీ ఆటోను ప్రారంభించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పోలీసు సిబ్బంది సౌకర్యార్థం గ్యాస్ సిలిండర్‌ను ఆటో ద్వారా ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎస్పీ అన్నారు. సిలిండర్ అవసరమున్న సిబ్బంది ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని, బుకింగ్ చేసిన తర్వాత, రెండు రోజుల కాల వ్యవదిలో పోలీసు విభాగంచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటో ద్వారా గ్యాస్ సిలిండర్‌ను గృహద్వారం వద్దకు తీసుకురావడం జరుగుతుంది అన్నారు. ఈ ప్రత్యేక సౌకర్యం ద్వారా సిబ్బందికి సులభమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్, ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, డానియల్, హెూమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కూన వేణుగోపాల్‌ను కలిసిన పిసిడబ్ల్యూ న్యూస్ ఛానల్ రిపోర్టర్స్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన శ్రీశైలం గౌడ్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన సంగారెడ్డి జిల్లా పి సి డబ్ల్యూ న్యూస్ ఛానల్ అండ్ పేపర్ రిపోర్టర్స్. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పి సి డబ్ల్యూ ఛానల్ స్టాఫ్ రిపోర్టర్ అంబాల కిరణ్ కుమార్ పటాన్చెరు నియోజకవర్గ రిపోర్టర్ కడిగే రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సమస్యల పరిష్కారానికి ఛానల్ ముందుకెళ్లాలని వారు ఆకాంక్షించారు.

# బతుకమ్మ పండుగ సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు

### ● జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం: ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలోని చెరువుల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 29న సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకీ చెరువు, తిమ్మక్క చెరువు,రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రం తదితర చెరువుల కట్టలపై పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయడంతో పాటు విద్యుత్ లైట్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో బతుకమ్మలను విడిచే సమయంలో పూర్తిస్థాయిలో సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డిఈ కృష్ణ వేణి, ఏఈ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు,

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ఎల్లప్పుడు ప్రథమ ప్రాధాన్యత

### హెూమ్ గార్డ్స్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేత

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పోలీసు అధికారులతో పాటు సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖకు సేవలందిస్తున్న హెూమ్ గార్డ్స్ కూడా పోలీసు శాఖలో అంతర్ భాగమే అని, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశానుసారం సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో హెూమ్ గార్డ్ సిబ్బందికి ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ ను అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూకాలం ఏదైనా నిరంతరం ప్రజలకోసం శ్రమించే సిబ్బంది శ్రేయస్సు కోసం ఆలోచించేది తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ మాత్రమే అని ఆయన కొనియాడారు. హెూమ్ గార్డ్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరింత చురుకుగా విధులు నిర్వర్తించేందుకు ఉలెన్ జాకెట్స్, రెయిన్ కోట్స్ అందజేస్తున్నామని తెలిపారు. హెూమ్ గార్డ్స్ సిబ్బంది ఎవరికైన వ్యక్తిగత లేదా డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని,సిబ్బంది సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావ్,ఎ.ఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐ.లు రామారావ్,రాజశేఖర్ రెడ్డి, డానియల్,హెూమ్ గార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.ద

# పివైఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### ప్రగతిశీల యువజన సంఘం(పీ వై ఎల్) యాదాద్రి భువనగిరి

### జిల్లా జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్



**యాదాద్రి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోదాడ పట్టణంలో సెప్టెంబరు 25, 26న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్)రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర పిలుపునిచ్చారు. సోమవారం రోజున ఆలేరు మండలం టంగుటూరు గ్రామ సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమక్రసీ కార్యాలయం వద్ద పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతుల సందర్భంగా పి వై ఎల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను గాలికి వదిలేసిన పరిస్థితి కనబడుతుందనీ యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగంతో రోడ్డున పడి గంజాయి, డ్రగ్స్,ఇతర మత్తు పానీయాలకు అలవాటు పడి యువత భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారనీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ క్రమంలో యువతను చైతన్యపరిచే లక్ష్యంతో కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు జరిగే పీ వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో నిర్మాణం పని విధానం అనే సబ్జెక్ట్ పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు ఐలయ్య, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు జెవి చలపతిరావు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మార్క్సిస్టు మహెూపాధ్యాయుల జీవిత చరిత్ర ఆవునూరి మధు సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మతం ఫాసిజం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం గౌని ఐలయ్య పి వై ఎల్ రాష్ట్ర మాజీ నాయకులు బోధిస్తారని అన్నారు. ఈ క్లాసులకు యువతి యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమర్,పివైఎల్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్‌కి మెమొరండా అందం చేసిన సిపిఎం పార్టీ నాయకులు

### జలమయమైన చిట్కుల్ గ్రామ పరిధిలోని పలు కాలనీలు.

### పలు కాలనీలని పరిశీలించిన సిపిఎం పటాన్చెరువు ఏరియా కార్యదర్శి నాగేశ్వరరావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామ పరిధిలోని నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ, నవోదయ కాలనీ, పార్థసారథి నగర్, ఓడిఎఫ్ కాలనీలలో భారీ వర్షాలతో రోడ్లపై ప్రవహిస్తున్న వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్కి మెమోరండం ఇవ్వడం జరిగింది. నేడు వర్షపు నీటితో జలమయమైన కాలనీలోని రోడ్లను, ఇళ్లలోకి చేరిన నీటిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముత్తంగి చెరువు పూర్తిగా వర్షం నీటితో నిండిపోవడంతో అలుగుల ద్వారా వస్తున్న వర్షపు నీరు కిందికి ప్రవహిస్తుండడంతో చిట్కుల్ పరిధిలోని రాధమ్మ నాగార్జున ఓడిఎఫ్, నవోదయ, పార్థ సారథి కాలనీలలోకి వర్షపు నీరు ఆయా కాలనీ లోని ఇళ్లలోకి చేరిందని అన్నారు. కాలనీలలోని అన్ని సిసి రోడ్ల పై వర్షపు నీరు ప్రవహిస్తుందని అన్నారు. మోకాలు లోతు వర్షపు నీరు రోడ్లపై వెళు తుండడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. ముత్తంగి చెరువు కింద ఉన్న సహజసిద్ధమైన కాలువలను మూసివేసి అనేక నిర్మాణాలు చేపట్టడం మూలంగానే ఇళ్లలోకి నీరు సీసీ రోడ్లు జలమయం అవుతున్నాయని అన్నారు. సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు కాలువల అక్రమ నిర్మాణం పై దృష్టి సారించాలని అన్నారు. వర్షపు నీరు ప్రవహిస్తుండడంతో మురుగు నీరు ఏర్పడి ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. అందుకోసం ప్రత్యామ్నాయ చర్యలు ఇస్నాపూర్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమస్య ప్రతి సంవత్సరం ఇక్కడ ప్రజానీకం ఎదుర్కొంటున్నారని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్య రాకుండా ముత్తంగి చెరువు నుండి రాజసిద్ధమైన కాలువలు ఎక్కడైతే ఉన్నాయో ఆ కాలువల ద్వారా నక్క వాగులోకి వర్షపు నీరు చేరే విధంగా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కాని, కల్వర్టు వ్యవస్థను నిర్మించాలని, అందుకోసం భారీ నిధులు కేటాయించి కాలనీలకు అసౌకర్యంగా ఉన్న వర్షపు నీటి సమస్యను తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. సిపిఎం నాయకులు శాంత కుమార్, నల్లగండ్ల రాజు,రాజు, రాజేష్, రాజు గౌడ్ లో, పోచయ్యలు పాల్గొన్నారు

# ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవం

### - శనిగరపు రాజేందర్‌కు ఉత్తమ అధ్యక్షుడు అవార్డు

**గణపురం, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవాన్ని ఆదివారం విశేషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ మాంకాల యాదగిరి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా డాక్టర్ మధు పాక ఎల్లయ్య హాజరయ్యారు. ప్రపంచ మేధావి, భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అర్పించి, జై భీమ్ నినాదాల మధ్య నీలి జెండా ఎగురవేసి ఘనతనిచ్చారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. “పే బ్యాక్ ది సొసైటీ” నినాదంతో అంబేద్కర్ ఆశయ సాధనకు కట్టుబడి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్లు, మహిళా హక్కులు, కార్మిక హక్కులను వివరించామంటూ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణపురం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగరపు రాజేందర్‌ను శాలువా కప్పి, ఉత్తమ మండల అధ్యక్షుడుగా సన్మానించడంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. “ఈ అవార్డు అందించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి నా కృతజ్ఞతలు” అని రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్, సలహాదారులు డీబీఎఫ్, రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్ కుమార్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, సీనియర్ నాయకులు కొమ్ముల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వంత ఖర్చులతో కొలనుపాక వైపు ఆలేరు దుర్గమ్మవైపు రోడ్లకు మరమ్మతులు చేపించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రం నుంచి కొలనుపాక బచ్చన్నపేట వైపురోడ్డుకు ఆలేరు దుర్గమ్మగుడి దగ్గర రోడ్డుకు గుంతలు ఉన్నది చూసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున వాగులోకి దిగి బతుకమ్మలను నీటిలోకి వదలడం జరుగుతుందని మరియు దసరా పండగ సంబరాలు జరుపుకోవడానికి వస్తారని దృష్టిలో ఉంచుకొని సొంత నిధులతోటి ఆ యొక్క రోడ్డును మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఇది చూసిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐలయ్యకు కృతజ్ఞతలు చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్,7వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,గడ్డమీది సాయినాథ్,రాహుల్,సిద్ధులు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సుబ్బురు లక్ష్మీ మృతదేహానికి నివాళులు

### అర్పించిన తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్

**యాదాద్రి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన భువనగిరి మాజీ జడ్పీటీసీ సుబ్బరు బీరు మల్లయ్య వదిన సుబ్బరు లక్ష్మీ మరణ వార్త తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్.వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఏటూరునాగారంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు




**ములుగు జిల్లా,సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏటూరు నాగారం మండలం దుర్గామాత ప్రతిష్టాపన శోభాయాత్ర ఏటూరునాగారంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా స్థానిక రామాలయం, శివాలయం, ముత్యాలమ్మ ఆలయం, సాయిబాబా, కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో దుర్గామాత అమ్మవారి ప్రతిష్టాపన శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో మహిళలు, చిన్నారులు ఏకరూప దుస్తులు ధరించి కోలాటాలతో అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు. కాగా, నేటి నుంచి 9 రోజులపాటు దుర్గామాత వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## అడిషనల్ డీసీపీ అడ్మిన్‌గా భాధ్యతలు స్వీకరించిన రామానుజం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం అడిషనల్ డీసీపీ అడ్మిన్ గా బొజ్జ రామానుజం సోమవారం భాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

## సిఐని సన్మానించిన గ్రామ పార్టీ అధ్యక్షులు



**మహబూబాబాద్, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** డోర్నకల్ పోలీస్ స్టేషన్లోని నూతనంగా బదిలీ అయిన సిఐ చంద్రమౌళిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊడుగుల వెంకన్న మరియు ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను తో కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ... సీఐ చంద్రమౌళి డోర్నకల్ పోలీస్ స్టేషన్ కి హెచ్ఎచ్ఓ గా బదిలీ అవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. న్యాయ సంబంధిత కేసులను సమగ్ర విచారణ జరిపి త్వరిత కేసులను పరిష్కరించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ బాలిన రవికుమార్, మైత్రి యూత్ అధ్యక్షులు పూజల వీరన్న, డోర్నకల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జ్ కూరపాటి నరేష్ లు పాల్గొన్నారు.

## వైభవంగా కలెక్టరేట్‌లో బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బతుకమ్మ సంబరాల్లో భాగంగా సోమవారం రెండోరోజు కలెక్టరేట్ లో సంక్షేమ శాఖలచే అటుకుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, జిల్లా అధికారులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ తదితర సంక్షేమ శాఖల ద్వారా చేపట్టిన అటుకుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా బతుకమ్మలు పేర్చి ఆడుతూ, పాడుతూ తెలంగాణ సంస్కృతి చాటి చెప్పే విధంగా వైభవంగా వేడుకలు జరిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మన సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, మైనారిటీ శాఖ ఆర్సిఓ అరుణకుమారి, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, అధికారులు, పెద్ద ఎత్తున ఉద్యోగులు, మహిళలు,పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలి

**• గుడిసెల్లో ఉండే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు • రఘునాథపాలెం మండలం లచ్చిరాం తాండలో పర్యటించి వంతెన, రోడ్డు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** లాభసాటి పంటలైన ఆయిల్ పామ్ పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం లచ్చిరాం తండా గ్రామంలో సోమవారం మంత్రి పర్యటించి, 2.15 కోట్ల రూపాయలతో లచ్చిరాం తాండ నుండి ఈర్లపూడి వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు నిర్మాణం, 80 లక్షల రూపాయలతో లచ్చిరాం తండా నుండి దోనబండ మధ్య వంతెన నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ..



ఖమ్మం నియోజకవర్గ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పామాయిల్, వక్క వంటి పంటలు సాగు చేసుకోవాలని వీటికి మిర్చి, పత్తి, కూరగాయలు వంటి అంతర పంటలు వేసుకోవచ్చని అన్నారు. పామాయిల్ సాగు చేస్తే ఎకరానికి 50 వేల రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మొక్కలకు, అంతర్ పంటలకు, డ్రిప్ ఏర్పాటుకు సబ్సిడీ అందిస్తామని అన్నారు. పామాయిల్ పంట సాగు చేస్తే ఎకరానికి 2 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉంటుందని అన్నారు. వేసవి కాలంలో కూడా రఘునాధపాలెం మండలంలో చెరువుల నింపే బాధ్యత తీసుకుంటానని, మంచి



లాభ సాటి పంటలు రైతులు సాగు చేయాలని మంత్రి అన్నారు. గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రెండో విడతలో రేకుల ఇండ్లలో ఉంటున్న వారికి, మూడవ విడతలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వనున్నట్లు, ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. గ్రామంలో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ కు అవకాశాలు పరిశీలించాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మట్టి కి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, ఆర్వోఏఫార్ పట్టాలు పొందిన వారిని అధికారులు ఇబ్బంది పెట్టొదన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... పామాయిల్ సాగులో ఖమ్మం జిల్లాను ముందంజలో ఉంచేందుకు నిరంతరాయంగా మంత్రివర్యులు కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి, రైతులకు చేస్తున్న మార్గదర్శనంను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఇఇ మహేష్ బాబు, విద్యుత్ శాఖ డిఇ రామారావు, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**• కారుణ్య నియామకాల కోసం జూనియర్ అసిస్టెంట్, ఓఎస్ పోస్టుల ఖాళీల జాబితా అందించాలి • ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు తమ వద్ద పెండింగ్ లేకుండా చూడాలని, దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలని అన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టేందుకు జిల్లా కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్, కార్యాలయ సబార్డినేట్ ఖాళీ పోస్టుల వివరాలను వారం రోజులలో పంపాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. యూడైస్ పోర్టల్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్) ప్రకారం విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్ లేని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని, అక్కడ ఆ వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం



జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు తప్పనిసరిగా సంక్షేమ వసతి గృహాల తనిఖీ ప్రతి వారం నిర్వహించి, భోజన నాణ్యత వివరాలను తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం పాకబండ బజార్ కు చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ తనకు రేషన్ షాపులలో ఏదైనా డీలర్ షిప్ ఇప్పించి జీవన ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్

తెలిపారు. కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన రత్నకుమారి, పుష్ప, భద్రమ్మ తమకు సర్వే నెంబర్ 1123 లో భూ పంపిణీ పథకం క్రింద కేటాయించిన భూమికి ఇతరులు బాటను కబ్జా చేశారని, ఆ బాటను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామ రైతులు తాము పండించిన పెసర్ల పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా మార్కెటింగ్ అధికారికి రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ భావాల వైపు ప్రజలను మరల్చాలి

**జెవివి కృషి అభినందనీయం**

**జెవివి జిల్లా ప్లీనంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు**

**సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్ ఆర్.వి. ఫణీందర్**

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :**శాస్త్రీయ భావాల వైపు ప్రజల్ని మరల్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని, అందుకు జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక జిలా ప్లీనం ప్రారంభ సభ జిల్లా అధ్యక్షుడు వి.మోహన్ అధ్యక్షత న ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రావు ప్రారంభోపన్యాసం చేశారు. మూఢ నమ్మకాల వంటి దురాచారాల




పట్ల ప్రజల్ని చైతన్య పరచాలన్నారు. ప్రతి చిన్న విషయానికి గొడవలు పడి కేసుల దాకా వెళ్తున్నారని, వారికి చైతన్య న్యాయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 31 ఏ ప్రకారం 1995 నుండి న్యాయ సహాయ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇవి మండలం నుండి సుప్రీంకోర్టు వరకు ఉంటాయన్నారు. పేదలకు, న్యాయ వాదులు కూడా ముందుకు రాని కేసులలో కూడా న్యాయ సహాయ కేంద్రాలు న్యాయ సహాయం చేస్తాయన్నారు. వీటిని అందరూ వినియోగించుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ ఏసీపీ సిహెచ్.ఆర్.వి ఫణీందర్ మాట్లాడుతూ మనిషి ఆశ, భయం అనే శక్తులు ఎప్పుడూ పీడిస్తుంటాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటర్నెట్ వాడేటప్పుడు వ్యక్తిగత వివరాలను ఎప్పుడు పడితే అప్పుడు, ఎవరికి పడితే వారికి ఇవ్వవద్దని సూచించారు. అందరూ మాస్కడ్ ఆధార్ కార్డులను వాడాలన్నారు. దీని వల్ల సైబర్ నేరాలు జరుగబోవన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం కె.రాములమ్మ, వి.సునంద, వి.మోహన్ అధ్యక్ష వర్గంగా జరిగిన ప్లీనంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెలిమల రాజేశ్వర్, రాజా దిశానిర్దేశం చేశారు. కార్యదర్శి కె.రామారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం 7 సబ్ కమిటీల కన్వీనర్లు నివేదికను ప్రవేశపెట్టారు. తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, సార్వత్రిక విద్యా విధానం, పర్యావరణం, ఆరోగ్యం, లీగల్ అడ్వైజరి అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మాణాలను ప్లీనం ఆమోదించింది. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెం పాటి వీర భద్రరావు, మచ్చా సూర్యనారాయణ, వంజాకు లక్ష్మి నారాయణ, కోశాధికారి ఎల్.వి. రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎన్. శ్రీనివాస్, ఆర్.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పార్టీని బలోపేతం చేయడానికి తండ్రి బాటలో తనయుడు బాలగౌని సాయి చరణ్

**భవిష్యత్తులో పటాన్చెరుకు అసలైన నాయకత్వంతో ముందుకు వస్తాను**

**నిబద్ధతతో పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడంలో ముందుంట**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ తెల్లాపూర్ మున్సిపల్ వాస్తవ్యులైనటువంటి సాయిచరణ్ గౌడ్ రాజకీయ ప్రయాణం ఇంకా కొత్తదే అయినా, ఆయనలో ఉన్న పట్టుదల, ప్రజల పట్ల ఉన్న కరుణ, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత చూస్తే, భవిష్యత్తులో పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి ఎంతో బలం కలిగించే నాయకుడిగా ఎదగడం ఖాయమని అనిపిస్తుంది. ప్రజలు తనకు అవకాశం ఇస్తే,మరింత విస్తృతంగా సేవలు అందించాలన్నదే ఆయన సంకల్పం అని ఆయన అన్నారు.తన తండ్రి, నీతి నిజాయితీ నిబద్ధత ప్రజల పట్ల ప్రేమ అనురాగాలు కలిగినటువంటి బాలగోని రాములు చూపిన దారిలో నడుస్తూ, ప్రజల ఆశీర్వాదాలతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆయన సంసిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.



# నూతనంగా విఘ్నేశ్వర బోర్‌వెల్ కార్యాలయ ప్రారంభం

● కురవి ఎస్ఐ గంద్ర సతీష్, టీయూడబ్ల్యూజే( ఐజేయూ) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్





కురవి సెప్టెంబర్ 22(పి.సి.డబ్ల్యూ న్యూస్ ):మండల కేంద్రం మరిపెడ రోడ్ లో బోర్‌వెల్ కార్యాలయం నూతనంగా ప్రారంభమైంది.సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కురవి ఎస్ఐ సతీష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ హాజరయ్యారు.వారి చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇరువురిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైనప్పుడు వెంటనే సహాయం అందించడానికి ఈ కార్యాలయం ఉపయోగపడుతుంది. బోర్‌వెల్ సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా కృషి చేయడం ఆనందించదగ్గ విషయం” అని అన్నారు.జిల్లా అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ..నీరు జీవనాధారం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు లేకుండా ఉండేందుకు బోర్‌వెల్‌లు ఎంతో అవసరం. ఇప్పుడు ఏర్పాటైన ఈ కార్యాలయం ప్రజలకు మరింత దగ్గరగా సేవలు అందించబోతోంది” అని పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు, జర్నలిస్టు ఉపేందర్, పరమేష్, శివ శంకర్, రావూరి ప్రశాంత్, చంద్రబాను నీలం శ్రీనివాస్ జర్నలిస్ట్ రోశయ్య స్థానిక ప్రజలు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు వెల్లడించారు.

# దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) : దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటుచేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు.

# అంబేద్కర్ సంఘంలో ఉత్తమ సేవలందించిన పుల్ల మల్లయ్యకు ఘన సన్మానం



**చిట్యాల సెప్టెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్యకు శాలువాతో ఘన సన్మానం చేసి ప్రశంస పత్రం అందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ మధుపాక ఎల్లయ్య , ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మంకాల యాదగిరి లు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరిగిన అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భాగ దినోత్సవం 21 తేదీన జరిగిన సభలో అంబేద్కర్ సంఘంలో ఉత్తమ సేవలు అందించిన పుల్ల మల్లయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు... అంబేద్కర్ వారాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల ప్రజల్లోకి తీసుకెళ్తూ రాజ్యాంగంలో రాసిన హక్కులను రిజర్వేషన్లను మహిళ హక్కులను కార్మిక హక్కులను తెలుపుతూ అంబేద్కర్ వాదానికి ఎన్నెలేని కృషి చేస్తున్న మల్లయ్య గ్రామ స్థాయి నుండి అంచలంచలుగా ఎదుగుతూ ఆరోగ్యం బాగా లేకున్నా కూడా సంఘాన్ని ముందుకు తీసుకెళ్ళుటకుచేస్తున్న కృషికి శాలువతో ఘనంగా సన్మానించామన్నారుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రౌతు రమేష్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బొమ్మల అంబేద్కర్ , తపెట్ల వీరన్న సురేందర్ అంబేద్కర్ వాది కొమురయ్య లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా ఖమ్మం నగర అభివృద్ధి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణకు మార్కింగ్ చేయాలి

### ఖాళీ స్థలాల పరిశుభ్రత బాధ్యత యాజమాన్యాలు తీసుకోవాలి

### ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం అభివృద్ధి చేసేందుకు చర్యలు

### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 12వ డివిజన్‌లో పెట్ పార్క్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు, సోమవారం సాయంత్రం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 12వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు 49.80 లక్షలతో నిర్మించనున్న పెట్ పార్క్ ను, 89 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... ప్రణాళికాబద్ధంగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని, మనం ప్రస్తుతం చేసే అభివృద్ధి పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగర ప్రజల ఆరోగ్యం బాగా ఉండాలంటే ఖాళీ స్థలాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా చూడాలని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మన ఇంటిని ఎలా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా కాలనీనీ క్లీన్ గా పెట్టుకోవాలని అన్నారు. రాజకీయ అవసరాల కోసం పాలన జరగవద్దని అన్నారు. పేదలకు ప్రణాళిక ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి కాలనీలు కట్టాలని అంతే తప్ప ఎక్కడంటే అక్కడ భూ ఆక్రమణలు చేయకుండా మొదటి దశలోనే నిరోధించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరంలేదని, దేవుడు ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని చూడరని అన్నారు. ప్రజలు ఒప్పుకోవడంతో చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేస్తున్నామని అన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రధాన రోడ్ల విస్తరణ మార్కింగ్ చేయాలని, ప్రజలు ఒప్పుకుంటే వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో ఖమ్మం నగరం ట్రాఫిక్ ఫ్రీ అవుతుందని, గతంలో వేసిన బైపాస్ రోడ్డు నేడు సరిపోవడం లేదని, ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో మంచి శాంతి భద్రతలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు అందరూ సంతోషంగా, ఆహ్లాదంగా గడిపేలా ఖమ్మం నగరం అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. కోటి 40 లక్షలతో 12వ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ నుండి ప్రేరణ తీసుకొని పెంపుడు జంతువుల కోసం ప్రత్యేక పార్కు ఖమ్మం నగరంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నగరంలోని అన్ని డివిజన్ లలో మంత్రి వర్యుల సూచనల ప్రకారం అంతర్గత రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులు, ప్రధాన రోడ్ల విస్తరణ జరుగుతున్నాయని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుధ్యం, గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని, దీనికి ప్రజల నుంచి సంపూర్ణ సహకారం అందాలని మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 12వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సాయంత్రం డిప్యూటీ సీఎం ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలంలో పర్యటించి యడవల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, యడవల్లి ఎస్సీ కాలనీలో 68 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మాదాపురం ఎస్సీ కాలనీలో 31 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, ముదిగొండ గ్రామం ఎస్సీ కాలనీలో 59.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, నియోజకవర్గ ప్రజల కోరికలు అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడుతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేదలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల జమ, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వం అర్హులైన నిరు పేదలందరికి రేషన్ కార్డు అందిస్తున్నదని, ఇప్పటి వరకు 11 లక్షల పైగా పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు, పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు మెరుగైన ఆహారం అందించేందుకు 40 శాతం డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జిలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీ ముసుగులో 17వైద్య కళాశాలల ప్రైవేటికరణ ఆపాలి




**ఉరవకొండ సెప్టెంబర్ 22 (పీసీడబ్ల్యూ న్యూస్):**పీపిపి ముసుగులో 17 మెడికల్ కళాశాలను ప్రైవేటికరణ ఆపాలని ఉరవకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చారు..ఏ ఐ యఫ్ ఢీ యస్ జిల్లా నాయకుడు తరుణ్,మండల కార్యదర్శి మధు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 మెడికల్ కళాశాలలో పి పి పి పేరుతో ప్రైవేటీకరణను ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య – ఖండిస్తున్నాం.రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చింది.ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల కు దూరం చేసే విధంగా పీపీపీ తీసుకువచ్చారు. పి పి పి పేరుతో ప్రైవేటీకరణ చేయడం ద్వారా ప్రవేట్, కార్పోరేట్ సంస్థలు ఐదు సంవత్సరాలు ఎంబీబీఎస్ కోర్సు దాదాపు 30 నుంచి 50 లక్షలు చేస్తారు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అంత మొత్తం చెల్లించి చదవలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వమే మెడికల్ కళాశాలను నడపాలని దాని ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య అతి తక్కువ ఖర్చుతో అందుతుంది. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు..ప్రభుత్వం వైద్య విద్యార్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగలం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలకు సంబంధించి 1800. మెడికల్ సీట్లు రద్దు చేయమని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ లకు లేఖ రాయడం. చాలా దుర్మార్గం.80 శాతం నిర్మాణం పూర్తి చేసుకొని ఎంబీబీఎస్ తరగతులు నిర్వహించుటకు సిద్ధంగా ఉ న్నాయి.ఆ కళాశాలలను 66 సంవత్సరాలు లీజుకు ఇచ్చే విధంగా 4 విధానాన్ని తీసుకువచ్చి వైద్య విద్యను కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తిగా దూరం చేయడమే అవుతుంది 911 90000 రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి వెంటనే పీపీపీ విధానాన్ని రద్దు చేయాలి. కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాన్ని రద్దు చేసి 17 వైద్య కళాశాలలను ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను నడపాలి అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్యగా – ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వైద్య విద్యాశాఖమంత్రులను కోరుతున్నాం.

# జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి జీవితాల్లో మార్పు...


● దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి... ● దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయి... ● విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలి... ● ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి.. ● మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుంది: బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....





**హుజురాబాద్,సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):**మోడీ ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని, వారి జీవితాల్లో మార్పు రానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.జీఎస్టి పన్నుల తగ్గింపు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజరాబాద్ పట్టణ శాఖ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం చేపట్టింది. ఇట్టి ప్రోగ్రాంకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అన్నారు. జీఎస్టీ విషయంలో ఐదు పన్ను స్లాబులను రద్దుచేసి ఒక సరళమైన మూడు అంచల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం, విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతంతో జీఎస్టీ లో మార్పులు చేపట్టారని వివరించారు. జీఎస్టి సంస్కరణల కారణంగా నవరాత్రుల వేల నేటి నుంచి దేశంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషాలు రానున్నాయన్నారు. ప్రజలకు అనునిత్యం అవసరమయ్యే 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మార్చడం జరిగిందని, దీంతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలగనుందన్నారు.దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయని,విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు.ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని, దేశంలో తయారయ్యే వస్తువులను కొనాలని,స్వదేశీ వస్తువుల ను ప్రోత్సహించాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్బర్ భారత్ దిశలో ప్రయాణిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఈదులకంటి రవీందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి సీనియర్ నాయకులు తిప్ప బత్తిని రాజు యాంసాని శశిధర్ సబ్బని రమేష్ కొడిమ్యాల పవన్ మోతె తిరుపతి కొండల్ రెడ్డి నీలం రవీందర్ తాళ్లపెల్లి దేవేంద్ర ఆవుల సదయ్య పున్నం తాళ్లపల్లి హరీష్ గుర్రం సంతోష్ చల్లూరి శ్రీధర్ యాట రాజేష్ ఖన్నా రావుల పున్నమి చందర్ మర్రి రవీందర్ తాళ్లపల్లి దేవేంద్ర నరేడ్ల చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గోగువారిగూడెంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రులు



**మిర్యాలగూడ/సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** నల్గొండ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన దుర్గాదేవి ఆలయంను గోగు వారి గూడెం గ్రామస్తులు, దాతల సహకారంతో అతి పెద్ద దుర్గా ఆలయాన్ని నిర్మించారు. గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మను ప్రతి ఏటా అంగరంగ వైభవంగా కులమత బేధాలు లేకుండా నవరాత్రులు అమ్మవారికి నిష్టతో దీక్షలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు పూజలు చేస్తారు. ఆ చల్లని తల్లి దీవెనలు గ్రామ ప్రజలందరి మీద ఉండి, పాడిపంటలు చక్కగా పండాలని గ్రామంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని దుర్గావా దేవిని వేడుకుంటారు. అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది

# గిరిజన తండాల అభివృద్ధిపై ప్రణాళిక తయారు



**దంతాలపల్లి సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గిరిజన తండాల అభివృద్ధిపై సమావేశం అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఓ మహమ్మద్ అప్సర పాషా మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికను త్వరలో రూపొందించి అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారన్నారు గిరిజన అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనితీరును ప్రజలు గమనించాలన్నారు. ఎంఈఓ శ్రీదేవి, ఎస్టీ హాస్టల్ వార్డెన్ నాగరాజు తో పాటు పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా

నెలసరి వేతనాలు అందక పస్తులు ఉంటున్న కార్మిక కుటుంబాలు

శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్ కార్మికులు

పట్టించుకోని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్

ఇబ్బందుల్లో ప్రభుత్వ దవాఖాన కాంట్రాక్ట్ కార్మికులు







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందక పస్తులు ఉంటున్న కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్న కాంట్రాక్ కార్మికులు అని కార్మికులను పట్టించుకోని ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్. ఇబ్బందుల్లో కాంట్రాక్ట్ కార్మికులు హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలలో పనిచేస్తున్న పేషెంట్ కేర్ శానిటేషన్ స్వీపర్ సెక్యూరిటీ గాడ్స్ సమస్యలు పరిష్కారం కావట్లేదని ఆయన అన్నారు.వైద్యారోగ్య శాఖలోని మెడికల్ ఎడ్యుకేషన్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్ కాలేజీలు తదితర వాటిలో వేలాదిమంది అవుట్సోర్సింగ్ పద్ధతిలో పేషంట్ కేర్ శానిటేషన్ స్వీపర్సు సెక్యూరిటీ తదితర విభాగాలలో పని చేస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా సమస్యలు పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆయన అన్నారు. 2021 వ సంవత్సరంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం రూపాయలు 15600 వేతనం వీరికి ఇవ్వాలి.కానీ రూపాయలు 11000 మాత్రమే ఇస్తున్నారు.మిగిలిన 4600 రూపాయలలో 3600 పిఎఫ్ ఈఎస్ఐ వాటాలు కార్మికుల జీతం లోనే కట్ చేస్తున్నారు.మరో 1000 రూపాయలు కాంట్రాక్టర్లు తీసుకుంటున్నారు. పూర్తి జీతం ఇప్పించడంతోపాటు కనీస వేతనం రూపాయలు 26000 చేయాలని ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో మూడు నుంచి నాలుగు మాసాల పాటు వేతనాల బకాయిలు ఉన్నాయి.కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు బతుకమ్మ దసరా పండుగలు వస్తున్నాయి.తక్షణమే పెండింగ్ జీతాలు ఇవ్వాలని ఆయన అన్నారు ప్రభుత్వం వేతనాల బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్లే మూడు మాసాల వరకు చెల్లించాలని ఒప్పందాలు ఉన్నాయి, కానీ వాటిని కాంట్రాక్టర్లు ఉల్లంఘిస్తున్నారు. వాటిపై చర్యలు తీసుకోవాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు యూనిఫామ్,షూ బెల్ట్ తదితర వాటి కోసం రూపాయలు 2000 వరకు కాంట్రాక్టర్లు జీతంలో కట్ చేసుకుంటున్నారు.వాటిని ఆపాలి. వెంటనే ప్రభుత్వమే సప్లై చేయాలి. చట్టం ప్రకారంగా లేబర్ డిపార్ట్మెం ట్ ఉత్తర్వుల ప్రకారం సెలవులు అమలు చేయాలి.నేషనల్ ఫెస్టివల్ హాలిడేస్ తో పాటు సంవత్సరానికి 12 క్యాజువల్ లీవులు ఇవ్వాలి.చట్టం ప్రకారం అందరికీ ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలి. అమలు చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలి అని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల ఐక్యం చేసి ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యాదగిరి శోభ రమాదేవి సదానందం సునీత భాగ్యలక్ష్మి నాగరాజు మల్లేశం వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న పాలేరు వాగు



**దంతాలపల్లి సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పెద్ద ముప్పారం శివారు పాలేరు వాగు సోమవారం ఉప్పొంగి పొంగిపొర్లుతుంది పలు గ్రామాలకు రాకపోకలు గంటసేపు నిలిచిపోయాయి.. కురుస్తున్న వర్షాల తో ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యవసాయ పనులకు వెళ్లాలని అధికారులు సూచించారు. సాహసము చేసి వాగులు దాటకూడదని రెవిన్యూ అధికారులు సూచించారు. ఈనెల 27 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల సంబంధాలు పేర్కొన్నారు.

# పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి





## జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

## అర్జీదారులకు స్నాక్స్,వాటర్ బాటిల్,మరియు టీ సౌకర్యాలను కల్పించిన జాయింట్ కలెక్టర్

**రాయచోటి సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):**పిజిఆర్ఎస్ అర్జీలను సకాలంలో,నాణ్యతతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడంజరుగుతోందన్నారు.ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని,కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు.సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు.సమస్య ఏమిటి,దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. **అర్జీదారులకు స్నాక్స్,వాటర్ బాటిల్,టీ సౌకర్యాలను కల్పించిన జాయింట్ కలెక్టర్** ఎన్నో వ్యయ ప్రయాసలతో,సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జాయింట్ కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్,టీ సౌకర్యాలను కల్పించారు.అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. **ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని గరుగుపల్లికు చెందిన ఉండు పల్లపు చిన్నిమ్మి ఇల్లు మంజూరు చేయవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.వీరపల్లి మండలం,గుర్రప్ప గారి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చమర్తి వాండ్లపల్లి కు చెందిన చమర్తి వెంకటసుబ్బమ్మ నా వయస్సు 72 సంవత్సరాలని నా భర్త తేదీ 25.12.2021 న మరణించడం జరిగిందని నాకు ఎలాంటి జీవనాధారం లేదని నాకు వితంతు లేదా వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.చిన్నమండెం మండలం ఎర్ర గట్ల వాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని వండాడి కి చెందిన జి.చంద్రమోహన్ వృద్ధాప్య పెన్షన్ ఇప్పించవలసిందిగా జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు అర్జీలు సమర్పించారు.సదరు సమస్యలన్నింటిని నిర్ణీత గడువుగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదనరావు,రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వర్షంపడితే మెయిన్ రోడ్డు ఎక్కాలంటే ప్రాణాలు అరచేతిలో...



**యాదాద్రి సెప్టెంబర్22(పీసీడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ పరిధిలోని 8,9,10,11,12 వార్డు జనాలకు వర్షం పడితే మెయిన్ రోడ్డు ఎక్కాలంటే ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని ఆలేరు ఫ్లైఓవర్ కింది నుండి కేజీఎన్ గార్డెన్ పక్కన ఉన్న ఆర్యుబీ నుండి వెళ్లే వర్షపు నీరు దాటికి తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయిన కనీసం మోటార్ సైకిల్ పోవుటకు మరమ్మతులు చేపియని మున్సిపల్ కమిషనర్. ఇకనైనా తాత్కాలిక రోడ్డును సరి చేపించి ద్విచక్ర వాహనదారులకీ ప్రజలకు ఈ మార్గాన్ని అందుబాటులోకి తెస్తారని ఆశిస్తున్నామని ఈ మార్గాన ప్రయాణించే కాలనీవాసులు ప్రజలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

